www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | బుధవారం | 30 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00




## మూసీ పునరుజ్జీవంపై

# వెనక్కి తగ్గేదిలేదు



## నవంబర్ 1న ప్రాజెక్టుకు శంకుస్థాపన

- భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. రుణమాఫీ చేశా...
- అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలూ అమలు చేస్తున్నాం

## జన్వాడ ఫాంహౌజ్ పై భారాసవి కట్టుకథలు

- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి?
- దీపావళి వేళ ఫామ్ హౌస్ లో సారాబుడ్లు బయటికొచ్చాయి
- అనధికార మద్యంతో కేటీఆర్ పండుగ జరుపుకుంటారా?
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు?
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో కాదు.. ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- మీడియాతో చిట్చాట్లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

2 లో

## ఫ్యూచర్ సిటీకి వేగంగా అడుగులు

- పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు
- ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు

హైదరాబాద్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ఫ్యూచర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ, రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాల తో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ని నిర్మించాలని

# పత్తిలో కోత విధిస్తే చర్యలు

### తల తాకట్టుపెట్టైనా రుణమాఫీ..

- ప్రతిపక్షాల కారుకూతలు నమ్మొద్దు
- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీ జ్ చేయిస్తామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా తిరుమలా యపాలెంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. “ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొ మ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ. 18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణ మాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి.



# పాత సంక్షేమ పథకాలు ఎందుకు ఆపారు

## అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: హరీశ్ రావు



2 లో

వనపర్తి,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడు తున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వ రంగల్ డిక్లరేషన్లో అనేక హామీలు ఇచ్చా రని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పిం చారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో

# విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది

- పబ్లిక్ హియరింగ్ ద్వారా ఛార్జీలు పెంచకుండా ఈఆర్సీని ఒప్పించగలిగామన్న కేటీఆర్
- తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్ల భారం పడకుండా ఆపామని వెల్లడి
- రాష్ట్ర చరిత్రలో పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారన్న కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) తిరస్కరించినందుకు గాను తెలంగాణవ్యాప్తంగా సంబరాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 10 నెలల కాలంలోనే రూ. 18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని, కానీ ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్లో పాల్గొని ఈఆర్సీని బీఆర్ఎస్ ఒప్పించగలిగిందన్నారు. తద్వారా ప్రజలపై రూ. 18,500 కోట్లు భారం పడకుండా ఆపగలిగామని, ఇందుకు విజయసూచికగా సంబరాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రతిపక్షం వాదన విని ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మకమన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి ప్రజలపై భారం వేయాలని ప్రభుత్వం చూసిందని, ప్రధాన ప్రతిపక్షంగా మనం అడ్డుకున్నామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతో ఈఆర్సీని ఒప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆరోగ్యానికి ఐదు విధానాలు



2 లో

- 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్ పెద్దలకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా పారంభం..
- పథకాన్ని ప్రారంభించిన మోడీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

న్యూఢిల్లీ,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్

# ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 12000 ఇవ్వాలి

- భారతీయ న్యాయ సహిత 106 (1) చట్టం రద్దు చేయాలి
- ఆటో డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసులు దాడులు ఆపాలి
- ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు(సిఐటియు జిల్లా నాయకులు బాబురావు,రమేష్




నారాయణఖేడ్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలని మంగళవారం నాడు నారాయణఖేడ్ పట్టణం బసవేశ్వర చౌక్ వద్ద ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బాబురావు రమేష్ లు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆటో డ్రైవర్లకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని, ఆటో అడ్డాల వద్ద ఆటో స్టాండ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు నష్టం కలిగించే భారతీయ న్యాయ సహిత చట్టం సెక్షన్ 106(1) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కమిషన్ లేకుండా ప్రభుత్వమే కేరళ తరహా రవాణా రంగం కార్మికులకు యాప్ తీసుకురావాలని, డిజిల్, పెట్రోల్ ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ధరలు తగ్గించాలని, వేలాది రూపాయలు ఫైనాన్స్ లు తీసుకొని వివిధ రకాల వాహనాలు నడుపుతు వారు ఇప్పుడు రోడ్డు పాలయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు 12,000 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమం చట్టం చేయాలని ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ ,బస్సు ఉచిత ప్రయాణం పేరుతో ఆటో టాటా ఏసీ,కార్మికులు రోడ్డున పడ్డారని, నారాయణఖేడ్ ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై ఆటోపై టాప్ నెంబర్లు లేవు అని, చాలాన్, పేరుతో దాడులు చేస్తున్నారు దాడులు ఆపాలని కోరారు. వీరి యొక్క సంక్షేమాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు,. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని కోరారు. ఆటో డ్రైవర్ సమస్యలు పరిష్కారం ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు మాణిక్యం, నాయకులు దాస్ రాజు అశోక్ రాములు అంజి విష్ణు దావిద్ విఠల్ రాసుల్ చిరంజీవి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



హత్నూర,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని రొయ్యపల్లి, నాగారం, పల్పనూర్, గుండ్ల మాచనూర్, బోరపట్ల, సాధుల్లా నగర్, గ్రామలలో మంగళవారం ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతం లో క్వింటాలుకు ఐదు నుంచి ఆరు కిలోలను తీస్తే సహించేది లేదని ప్రాథమిక సహకార సంఘం సభ్యులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దుర్గారెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్, రామచంద్ర రెడ్డి, ఆగమయ్య, ఇంద్రసేనారెడ్డి, బాబు యాదవ్, సురేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటర్ నమోదు చేసుకోవాలి

### - తహశీల్దార్ పర్వీన్ షేక్




హత్నూర,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ఎమ్మెల్సీ ఎన్నికలకు దృష్ట్యా మండలంలో ఉన్నటువంటి పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ తమ ఓటు నమోదు కార్యక్రమం చేపట్టాలని తహశీల్దార్ ఫర్విన్ షేక్ సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ సంబంధించినటువంటి పట్టభద్రులు నవంబర్ 6 నాటికి ఫామ్ 19 లో ఓటర్ నమోదు కార్యక్రమం చేసుకోవాలని 2021 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులని ఆమె పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు మళ్లీ తమ ఓటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు ఓటర్ నమోదు చేసుకున్నటువంటి పట్టబద్రులు ఏదైనా తమ చదువుకున్నటువంటి సర్టిఫికెట్ సమర్పించాలని సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు మండల విద్యాధికారిచే గజిటెడ్ చేసి ఆన్లైన్లో ప్రతి ఒక్క పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



హత్నూర,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ పొక్సో కోర్టు న్యాయమూర్తి కే.జయంతి తీర్పును వెలువరించారు. హత్నూర ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లమూల దుర్గాప్రసాద్(24) స్థానికంగా ఉంటున్న బాలికపై అత్యాచారయత్నం చేశాడు. బాలిక గట్టిగా అరవడంతో ఆమె తల్లి అక్కడికి చేరుకుంది ఇది గమనించిన నిందితుడు అక్కడి నుండి పారిపోయాడు. ఈ సంఘటన 27-07- 2017 నాడు చోటుచేసుకుంది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర వివరాలు కోర్టుకు సమర్పించారు. పూర్వపురాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 20వేల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారని ఎస్సై సుభాష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

### - మండల అధ్యక్షులు నత్తి దశరథ్



పుల్కల్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో ప్రతిపక్షల నాయకులు అసత్య ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం అని మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 10 నెలల్లో పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల రూపాయలు వివిధ రకాల పనుల నిమిత్తం అట్టి భవనాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కావున బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తమ మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులకు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు. కావున ఇద్దరు పార్టీ నాయకులు ఆరోపణలు చేసే ముందు తాము అధికారంలో ఉన్నప్పుడు ఏ మండలాన్ని ఎన్ని లక్షల రూపాయలు పెట్టి అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. ఇకముందు ఇలాంటి ఆరోపణలు చేస్తే వారు

## భవన నిర్మాణ కార్మికుల మహాసభలు విజయవంతం చేయండి



హత్నూర,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : భవన నిర్మాణ కార్మికుల జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి పి ఎన్ జి ఓ భవనంలో మహాసభలు ఉంటాయని ఈ మహాసభలకు జిల్లాలో ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఈఎస్ఐపీ పిఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించి పర్మనెంట్ అడ్డాలు చూపించాలని జిల్లా 3వ మహాసభలను జిల్లాలో ఉన్నటువంటి ప్రతి భవన నిర్మాణ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సాయిలు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర



హత్నూర,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : హత్నూర మండలం నస్తీపూర్ రామాలయం నుండి ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మంగళవారం పాదయాత్రగా వెళ్లి చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. నస్తిపూర్ రామాలయం నుండి చిట్కుల్ చాముండేశ్వరి ఆలయం వరకు సుమారు 34 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అయ్యప్ప స్వాములు మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో అంజన్న గురుస్వామి సన్నిధానం అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఆర్డీవో గా మహిపాల్ బాధ్యతలు



నర్సాపూర్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారిగా మైపాల్ ఈ రోజు బాధ్యతను స్వీకరించారు. హైదరాబాద్ ఆర్డీవో గా పని చేస్తున్న మహిపాల్ నర్సాపూర్ ఆర్డీవోగా నియమించారు. నర్సాపూర్ ఆర్డీవోగా జగదీశ్వర్ కందుకూర్ ఆర్డీవో గా బదిలీ చేశారు. నర్సాపూర్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయన. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## యువ కవి ని ఘనంగా సన్మానించిన చైర్మన్ అశోక్ గౌడ్

నర్సాపూర్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పట్టణానికి చెందిన యువ కవి శ్రీ కృష్ణ గ్రిల్లర్ ఏందిరా ఈ పంచాయతీ అనే సినిమాలో తలిచే తలిచే అనే పాట రాయగా ఆ పాటకు పెద్దపల్లి రోహిత్ సంగీత దర్శకుడు సంగీతం అందించగా సింగర్ సునీత ఈ పాటను పాడడం జరిగింది. నాన్న పై రాసిన ఈ పాట అద్భుతంగా సోషల్ మీడియాలో సక్సెస్ అవడంతో నర్సాపూర్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వారిని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఇక ముందు ఇంకా ఎన్నో పాటలు రాయాలని, నర్సాపూర్ పట్టణానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమం లో కౌన్సిలర్ పంబాల రామచందర్ , నాగేష్, యాదగిరి నాయకులు గణేష్ గౌడ్, రామకృష్ణ, మల్లేష్, వెంకటేష్, షరీఫ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సొల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



నర్సాపూర్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : వెల్దుర్తి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన ఎం.ప్రవల్లిక అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకుగాను వారి అపరేషన్ నిమిత్తం రూ. 2,00000/బి రెండు లక్షల రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని మంగళవారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్, ప్రసాద్ గౌడ్ , జగుపతి,తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ బహుకరణ



సదాశివపేట,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఎస్ పి సి ఎహ్ .రూపేష్ చే జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్, సదాశివపేట విద్యార్థులకు అక్టోబర్ నెల IIT -JEE /NEET/OLYMPIAD టెస్ట్ నందు ప్రథమ, ద్వితీయ ర్యాంకర్స్ కు మెడల్స్ , సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల కరెస్పాండంట్ రఘు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రణిత, వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయ బృందం లక్ష్మి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

---

## ఉపాధ్య వృత్తి పవిత్రమైనది చేసిన సేవలే గుర్తుంపునిస్తాయి

**- కొడపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రంగారెడ్డి సేవలు మరువలేనివి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ**




పాపన్నపేట,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ఉపాధ్యాయులు చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ అన్నారు.పాపన్నపేట్ మండలం కోడపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రంగారెడ్డి పదవీవిరమణ ఆత్మీయ సన్మనసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు ఆరోగ్యం అధ్యక్షతన ఏర్పాటైన సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నీలకంఠం, ఏ ఎస్ ఓ ఎం నవేంకుమార్ జిల్లా పీ అర్ టీ యు అధ్యక్షులు సుంకరి కృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. పదవి విరమణ పొందుతున్న రంగారెడ్డి ఈ పాఠశాలలోనే 20 సంవత్సరాలు అంకిత భావంతో పనిచేయడం, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన సేవలు కొన సాగారుసారు. 17 బ్యాచుల విద్యార్థిని విద్యార్థులు రంగారెడ్డి సేవలను గుర్తించుకుంటారని కొనియాడారు. ఉపాధ్యాడు ఎల్లప్పుడూ మార్గదర్శిగా విద్యావేత్తగా ఉంటూ వారి అనుభవాన్ని సేవల రూపంలో విద్యార్థులకు బోధన చేస్తూ వారు ఉన్నత శిఖరాలు అదిరోహించుటలో తోడ్పాటును రంగారెడ్డి అందించారని రాధాకిషన్ కొనియాడారు. విద్యార్థుల నిజమైన సామర్థ్యాలను గుర్తించి ఆయా రంగాలలో నిష్ణాతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు పాత్ర మరువలేనిదని అన్నారు. మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థుల నమోదు ను పెంచాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంగారెడ్డి దంపతులకు డి ఈ ఓ సన్మానం...పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రంగారెడ్డి రామేశ్వరి, దంపతులను జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ శాలువా తో సన్మానించి మెమోంటోనూ అందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు రాములు, బీమప్ప, ప్రవీణ్ కాశీనాథ్, మింగర్తి రాములు, వెంకటరమణ, వెంకట్ రెడ్డి, రమేష్, చంద్ర శేఖర్, శంకర్ రెడ్డి, నవీన్, ప్రసాద్, సాయిలు, కొండల్ రెడ్డి, వివిధ ఉపాధ్యా సంఘాల నేతలు పాల్గొన్నారు.




## మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా మెంచు నగేష్





మెదక్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్గా నియమితులైన మెంచునగేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అదనపు కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.పాధ్యా సంఘాల నేతలు పాల్గొన్నారు.

---

# డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చుదాం




మెదక్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డ్రగ్ అబ్యూస్ ఇన్ యూత్ అనే శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ వారు విజయవంతంగా శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్నారు. మంగళవారం యాంటీ డ్రగ్ సోల్జర్ పోస్టర్ను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం మహమ్మారిగా మారిందని, దీని ద్వారా యువత వారి జీవితాలను, కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డ్రగ్ సమస్యను అరికట్టాలంటే కేవలం పోలీస్ వ్యవస్థ మాత్రమే కాకుండా వారితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మాఫియాను అరికట్టాలని తెలియజేశారు. డ్రగ్ సరఫరా చేసేవారు, తీసుకున్న వ్యక్తులు, మీ ఏరియాల్లో తారసపడినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలియజేయాలని, మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సతీష్ కుమార్, రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

---

## జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించాలీ

**- గంజాయి సాగు, అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలి**




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించి, గంజాయి సాగు, అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలని క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు జిల్లా ఎస్పీ.చెన్నూరి రూపేష్ పలు సూచనలు చేశారు. మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని, ఆస్తి సంభందిత నేరాలకు సంభందించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. యన్.బి.డబ్ల్యు ఎక్సిక్యూషన్ కొరకు సర్కిల్ పరిధిలో టీమ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులలో నిందితులను పి.టి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాధితులు కోల్పోయిన లేదా హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు అందే విధంగా చూడాలన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని, వాణిజ్య పరంగా 20 కిలోల బరువు కలిగిన గంజాయిని రవాణా చేసిన గంజాయి స్మగ్లర్ల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేయాలని యస్.హెచ్.ఓ.లకు సూచనాలు చేశారు. డ్రగ్ దుర్వినియోగం, ఆన్లైన్ మోసాల గురించి జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు ఎవరైన గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930 లేదా యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలి. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ లో సైబర్ క్రైమ్ రీఫండ్ ప్రాసెస్ నందు బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి అంధించడంలో తెలంగాణ రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లాను 3-వ స్థానంలో నిలిపిన సైబర్ సెల్, కోర్టు డ్యూటి, యన్.బి.డబ్ల్యు, డీసీఆర్బీ మరియు యస్ సాబ్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నగేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్.ఒ.టి. ఇన్స్పెక్టర్ రామ నాయుడు, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడి పోలీస్ వ్యవస్థకు వన్నెతెచ్చిన హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ ముస్తఫా

### - హ్యాట్సాఫ్ పోలీస్ అంటూ పలువురు అభినందనలు




సదాశివపేట్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : మానవత్వం కనుమరుగవుతున్న ఈ రోజుల్లో తాను తమ కుటుంబమే బాగుండాలి రోడ్డుపైన ఎవరికి ఏమైనా కూడా చూసి చూడనట్లు వెళ్లే ఈ రోజుల్లో తనకున్న మానవత్వాన్ని చనిపోయే స్థితిలో ఉన్న ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడి పలువురి కళ్ళు తెరిపించిన హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ ముస్తఫా. పూర్తి వివరాల్లోకి వెళితే మునిపల్లి మండలం చిన్న చెల్మెడ గ్రామానికి చెందిన రాములు తండ్రి దుర్గయ్య అనే వ్యక్తి సదాశివపేట బైపాస్ రోడ్డు పక్కనున్న కాలువలో మంగళవారం రాత్రి నాలుగు గంటల సమయంలో తన కాలకృత్యాల నిమిత్తం రాములు కాలువలోకి వెళ్లి కాలువలోపడ్డాడు. ఆ కాలువలో నీళ్లు పొదలు ఉండడంతో అందులో ఇరుక్కుపోయాడు ఆ చల్లటి చలిలో ఇంకొక 15 నుండి 20 నిమిషాలు ఉంటే చనిపోయేవాడేమో అప్పుడే అతనికి దేవుడి రూపంలో కొండాపూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ ముస్తఫా విధి నిర్వహణలో భాగంగా ఉదయం కొండాపూర్ పోలీస్ స్టేషన్ కు వస్తుండగా కాలువలో అతని మూలుగుడు చప్పుడు రావడంతో వెంటనే పెద్ద కట్టెను తీసుకొని అతని దగ్గరికి వెళ్లి బాబు కట్టెను గట్టిగా పట్టుకో నేను బయటికి లాగుతానని కట్టెను అతని చేతికి ఇచ్చి ఇంకొక వ్యక్తి సహాయం తీసుకుని ఆ వ్యక్తిని బయటకు తీసి అతని ప్రాణాలు కాపాడి వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేసి అంబులెన్స్ ని పిలిపించి అందులో అతన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి తనకున్నమానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మా మెతుకు సీమ పత్రిక సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ చేసి అతని ఆరోగ్యం ఆరా తీయగా బాగుందని తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ ముస్తఫా మానవత్వం పోలీస్ వ్యవస్థకే వన్నెతెచ్చిపెట్టింది. అతని సాహసానికి సహాయ గుణానికి పలువురు వాహనదారులు అక్కడి కొంతమంది వ్యక్తులు సూపర్ పోలీస్ అంటూ పలువురు అభినందించారు.

# క్యూబా పై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ - నిర్బంధాన్ని ఖండిద్దాం

### - సీఐటీయూ అధ్యక్షులు చుక్క రాములు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 30( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యూబా దేశానికి సంఘీభావంగా సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా స్థానిక సుందరయ్య భవన్ నుండి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించి అక్కడ ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క, రాములు మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక ,వాణిజ్య , ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలి అనే తీర్మానాన్ని అత్యధిక మెజార్టీతో ఆమోదించింది. గత 63 సంవత్సరాలుగా దిబ్బందనం వల్ల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయింది. ద్రవయోల్బణం రీత్యా చూస్తే ఇది మొత్తం 1.499 ట్రిలియన్ డాలర్లు ట్రంపు అధికారంలో ఉన్నప్పుడు అమెరికాన్లు క్యూబా కు ప్రయాణించడానికి అడ్డంకులు కల్పిస్తూ అనేక కొత్త కొత్త నిబంధనలు జారీ చేసింది అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షుడు బైడను పరిపాలనలో కూడా కొనసాగుతున్నాయి. ఈ నిబంధనల కారణంగా ఆర దిగుమతులు తగ్గిపోయాయి. అమెరికా క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున, ఇది క్యూబా యొక్క ఆర్థిక మరియు బ్యాంకింగ్ లావాదేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయం వనరులు, ఎనర్జీ మరియు క్రెడిట్ లావాదేవీలకు తీవ్ర అవరోధం మారింది. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు మరియు పరిమితులను అమలు చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న వ్యవసాయం యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు మరియు లూబ్రికెట్ల కొరత, ఎరువులు మరియు పురుగు మందుల కొరత టన్నులకొద్దీ ఉత్పత్తులను శితిలికరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాలవల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది. క్యూబా దేశాన్ని కాపాడుకోవడం కార్మిక వర్గంపై దేశ ప్రజలపై ఉన్నదని అన్నారు. కరోనా లాంటి విపత్తు కాలంలో అతి చిన్న దేశమైన క్యూబా 52 దేశాలకు వారి దేశాల నుండి డాక్టర్లు వెళ్లి కరుణతో పోరాడి ఎంతోమంది కరోనాతో పోరాడుతున్న వారిని కాపాడిన గొప్ప మనసున్న దేశంగా నిలిచింది. అలాంటి దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం నిర్బంధాన్ని ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం జరిగేలా సంఘీభావంగా ప్రపంచ దేశాలు నిలబడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు జిల్లా అధ్యక్షులు బీరం, మల్లేశం సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి సీఐటీయూ నాయకులు పుండరీకం అల్లి శ్రీధర్ రాజు దత్తు మల్లేశం శ్రీధర్ తదితల్లి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆర్థిక సర్వే



మెదక్,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణలో సూపర్ వైజర్లు, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్. మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల ప్రత్యేక అధికారి మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, శివారు గ్రామాలు ఉంటే ప్రత్యేకంగా నెంబరు కేటాయించాలని తెలిపారు. సర్వేపై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6వ తేదీ నుండి సర్వే మొదలవుతుందని, మండలాల వారిగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2వ తేదీన మండల వారీగా ఎన్యూమరేటర్లుకు శిక్షణ ఏర్పాటు చేయాలని, 3, 4వ తేదీల్లో గ్రామపంచాయతీ, మున్సిపల్ రిజిస్టర్స్ ప్రకారం ఇండ్ల జాభితా తయారు చేయాలని తెలిపారు. నమోదులోజిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలక్టర్ నోడల్ అధికారిగా వ్యవరిస్తారని అదనపు కలెక్టర్ రెవెన్యూ, సిపిఓ, ఆర్డిఓలతో కలిసి కోర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారిగా అంటారని తెలిపారు. ఎంపీడీవోలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు రిపోర్టు ఇవ్వాలని సూచించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేర బ్లాకు మించితే అదనపు ఎన్యూమరేషన్ బ్లాకులుగా కేటాయించి నమోదులు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకులో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి.ల్ (ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తయారు చేయబడిన ప్రశ్నావళిని ఉపయోగించి సమాచారాన్ని సేకరించాలని, ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. సూపర్వైజర్ లు ఫీల్డ్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని, ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం నగేష్,, ఆర్డివో లు, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని యువకుడి సూసైడ్



కౌడిపల్లి,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండలంలో సలాబత్పూర్ లో విషాదం నెలకొంది గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్(19) తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రేమ వ్యవహారమే యువకుడి ఆత్మహత్యకు కారణమని స్థానికులు అనుమానిస్తున్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సంఘటన సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈ రోడ్డు పూర్తయితే సంగారెడ్డికి మరో బైపాస్

### -సంగారెడ్డి పట్టణంలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
### -ఈ రోడ్డు పనులు పూర్తి చేయడం కోసం 5 కోట్ల రూపాయలు సీఈకి ప్రపోజల్ పంపామని చెప్పినా ఆర్ అండ్ బి డి ఈ ఈ రామకృష్ణ.



(ఆర్ సి) సంగారెడ్డి,అక్టోబర్ 30 ( మెతుకు సీమ న్యూస్) : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సదాశివపేట మండలం పెద్దాపూర్ నుండి ఇర్గీ పల్లి మీదుగా సంగారెడ్డి వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. రోడ్డు పనులు ప్రారంభమైనప్పటికిని కొంతమంది రైతులు కోర్టులో కేసులు వేయడం ద్వారా అక్కడక్కడ రోడ్డు పనులు ఆగిపోయాయి. దీంతో పెద్దాపూర్ ఇర్గీ పల్లి ముబారక్ పూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో వానలు స్కిడ్ అయ్యి ఆక్సిడెంట్ అయిన రోజులు కూడా ఉన్నాయి. అయితే ఈ రోడ్డు పూర్తి కావడం కోసం గ్రామస్తులు సంతకాల సేకరణ కూడా చేశారు. తమ గ్రామం మీదుగా డబుల్ లైన్ రోడ్డు వేస్తేనే మా గ్రామంలో పంచాయతీ ఎలక్షన్స్ పెట్టండి అని లేకుంటే గ్రామస్తులు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు అందరు కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని కూడా హెచ్చరించారు. అనంతరం R&B EE&DE ని కలిసి రోడ్డును పూర్తి చేయాలని గ్రామస్తులందరూ మిమ్మలను ఇచ్చారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆర్ అండ్ బి డి, ఈ ఈ అధికారి మిగిలిన వర్క్ కోసం 5 కోట్ల రూపాయలు సి ఈ గారికి ప్రపోజల్ పెట్టారు. ఈ రెండు మూడు నెలల్లో ఈ డబ్బులు రిలీజ్ అయితే రోడ్డు పనులు పూర్తవుతాయి. దీంతో సంగారెడ్డికి మరో బైపాస్ అవుతుందని పలువురు వాహనదారులు గ్రామస్తులు అచ్చం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డిలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయని పలువురు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



